www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 22 జూన్ 2012



# యంగ్ రెబల్‌స్టార్







ఆలస్యం అమృతం విషం! సినిమా విషయంలో విషం అనడమే కరెక్ట్. ఏడాదికి పైగా షూటింగ్ జరుపుకొంటూ అభిమానులను ఊరిస్తున్న 'రెబెల్' రోజురోజుకీ వారి సహనానికి పరీక్ష పెడుతోంది. ఈ ఆలస్యం కారణంగా నిర్మాణ వైఖరిలోను, ఆపై కథలోనూ పలు మార్పులు చోటు చేసున్నాయని ఫిల్మ్ నగర్ వాసులు గుసగుసలాడుకుంటున్నారు. దీంతో స్వయంగా ప్రభాస్ రంగంలోకి దిగారట. సినిమాపై పూర్తి దృష్టి పెట్టి త్వరగా పూర్తి చేయించే పనిలో పడ్డారట. ఇదే విషయమై గతంలో చానెళ్లలో వార్తలు కూడా వెలువడ్డాయి. వాటికి తగ్గట్టుగా సినిమాను సాధ్యమైనంత త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు నిర్మాత సహాయంతో ప్రభాస్ యత్నిస్తున్నాడని, దాదాపుగా షూటింగ్ పూర్తి చేసుకుందని, త్వరలోనే ఆడియో కూడా విడుదల కానుందని సినీ వర్గాలు వెల్లడించాయి. ఈ చిత్రం గురించి నిర్మాతలు జె.భగవాన్, జె.పుల్లారావు మాట్లాడుతూ – ''రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఈ చిత్రంలోని ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని 15 రోజులపాటు శంషాబాద్‌లో చిత్రీకరించాం. 25 లక్షల రూపాయలతో భారీ సెట్ వేసి, ఆ సెట్‌లో 20 అడుగుల కాళీమాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి చిత్రంలోని ప్రధాన తారాగణం రెబల్‌స్టార్ కృష్ణంరాజు, యంగ్‌రెబల్‌స్టార్ ప్రభాస్, దీక్షాసేథ్, ప్రభ, ముఖేష్ రుషి, సుప్రీత్‌లతో పాటు 100 మంది ఫైటర్స్, 1000 మంది జూనియర్ ఆర్టిస్టులు పాల్గొనగా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని భారీ ఎత్తున చిత్రీకరించాం. టెక్నికల్‌గా కూడా చాలా హై స్టాండర్డ్స్‌లో వుండే ఈ ఎపిసోడ్ ఈ చిత్రంలో ఓ హైలైట్ అవుతుంది. 15 రోజులపాటు క్లైమాక్స్ సన్నివేశాల్ని పెద్ద లెవల్‌లో ప్లాన్ చేశాం. దాని తర్వాత రెండు పాటల్ని ఫారిన్‌లో, ఓ పాటని భారీ సెట్స్‌లో చిత్రీకరించడంతో ఏప్రిల్ నెలాఖరుకు షూటింగ్ పూర్తయింది. 40 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభాస్ కెరీర్‌లోనే హై బడ్జెట్ ఫిలింగా రూపొందుతున్న 'రెబల్' చిత్రాన్ని త్వరలోనే విడుదల చేయాలనే సంకల్పంతో ఉన్నామన్నారు.

మాస్‌లో మంచి ఫాలోయింగ్ ఉన్న ప్రభాస్‌ను రెబెల్‌గా చూపిస్తున్నాడు లారెన్స్. మాస్ పల్స్ బాగా తెలిసిన లారెన్స్ ప్రభాస్ కోసం పవర్ ఫుల్ డైలాగ్స్ రాయిస్తున్నాడు. మిస్టర్ ఫర్ ఫెక్ట్ వంటి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తర్వాత ప్రభాస్ మాస్ అప్పీల్‌తో రెబెల్‌గా వస్తున్నాడు. ఈ సినిమాను ఎలాగైనా సూపర్ డూపర్ హిట్ చేయాలని లారెన్స్ చాలా కష్టపడుతున్నాడట. ఇక ఈ సినిమాలోని డైలాగ్స్‌తో ప్రభాస్ ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. తమ అభిమాన హీరో బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా ఉన్న ఈ డైలాగ్స్ థియేటర్లో ప్రేక్షకులతో చప్పట్లు కొట్టిస్తాయని నమ్ముతున్నారు.'నా హైట్ సిక్స్ ఫీట్. నా బలువు హండ్రెడ్ ఫీట్‌చూస్తావా?...'మా అమ్మ నన్ను ముద్దుగా ఈఫిల్ టవర్ అని పిలుస్తుంది. ఈఫిల్ టవర్‌ని ఫ్రీగా చూసుకో పర్లేదు కానీ నా బలుపు చూడాలంటే.. నీ ప్రాణం ఇవ్వాలి'... 'నాకు రామాయణం, మహాభారతాల గురించి తెలియదు. అందులో యుద్ధాల గురించి మాత్రమే తెలుసు. రండి కుమ్మేసుకుందాం'... 'సైలెంట్‌కు వైలెంట్‌కు మధ్య బుల్లెట్ ఉంటుంది. నేను బుల్లెట్‌ను కాదు మిస్సైల్‌ను'...

'నాకు అమ్మాయిలన్నా, సెల్ ఫోన్ లన్నా ఇష్టముండవ్. సెల్ ఫోన్‌లో మెసేజ్ లెక్కువ. అమ్మాయిల్లో డౌట్ లెక్కువ. ఇవి మనకు సెట్ కావు'...

ప్రభాస్, లారెన్స్ కాంబినేషన్‌లో 'రెబల్' సెన్సేషనల్ హిట్ అవుతుంది" అన్నారు.

యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ సరసన తమన్నా, దీక్షాసేథ్‌లు హీరోయిన్లుగా నటిస్తున్నారు. రెబల్‌స్టార్ కృష్ణంరాజు ఓ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ప్రభ, ముఖేష్ రుషి, ప్రదీప్ రావత్, సుప్రీత్, బ్రహ్మానందం తదితరులు నటిస్తున్నారు.

– నందూరి రవిశంకర్

ఫొటోలు– పర్వతనేని రాంబాబు



రామ్‌చరణ్ బ్రహ్మానందం

# జిలేబీని నంజుకుంటా!

ప్రస్తుత యువహీరోలకు జిలేబి మన బ్రహ్మీ. ఈ జిలేబి ఉంటే సినిమా సగం హిట్టయినట్టే. తాజాగా రామ్‌చరణ్ హీరోగా వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రంలోనూ బ్రహ్మానందం జిలేబి పాత్రలో హాస్యాన్ని పండిస్తారని సమాచారం. ఇప్పటికే ఈ ఇరువురి కాంబినేషన్‌లో సన్నివేశాలను చిత్రీకరించారని, అవి కడుపుబ్బా నవ్వించేలా చక్కగా కుదిరాయని తెలుస్తోంది. యూనివర్శల్ మీడియా పతాకంపై తెరకెక్కుతున్న ఈ చిత్రం తాజా షెడ్యూల్‌కి సిద్ధమవుతోంది. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# ప్రిన్స్‌కు ఈసారి పాపాయి?

టాలీవుడ్ ప్రిన్స్ మహేష్‌బాబు మరోసారి తండ్రి కాబోతున్నారు. నమ్రత మహేష్ ఈ సారి ఓ పాపాయికి జన్మనివ్వబోతున్నారని సమాచారం. ఇటీవల రామ్‌చరణ్–ఉపాసనల పెళ్లి వేడుకలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచిన ప్రిన్స్–నమ్రత జంట అందరినీ ఆకట్టుకున్నారు. ప్రెగ్నెన్సీ విషయం కూడా జనాలకు అర్థమైంది అక్కడే. ఆగస్టులో డెలివరీ అవుతుందని నెలాఖరున లేదా వచ్చే నెలలో బేబి షోవర్ వేడుక జరుగుతుందని ముచ్చటించుకుంటున్నారంతా. గారాల తనయుడు గౌతమ్ కృష్ణ అంటే తెగ మురిసిపోయే ప్రిన్స్ ఈ సారి చిట్టి గౌతమి కృష్ణని ఆడిస్తారన్నమాట!



మహేష్‌బాబు

# గుడి సిద్ధం!

తమిళనాట ప్రస్తుతం అగ్రకథానాయిక ఎవరు? అంటే హన్సిక అని చెప్పొచ్చు. అక్కడ ప్రస్తుతం వరుసగా విజయాలు అందుకుంటోందీ భామ. అంతేకాదు..అభిమానులు తనకోసం గుడి కట్టేంతటి ప్రేమ సంపాదించుకుంది. ఇటీవల మధురైలో ఆమె కోసం ఓ గుడి కూడా నిర్మించడానికి సన్నాహాలు జరుగు తున్నాయి. అందుకోసం అభిమానులంతా ఇప్పటికే చందాలు వసూలు చేస్తున్నారట. 2013 సంక్రాంతి నాటికి ఈ గుడి సిద్ధమవుతుందని సమాచారం. ఖుష్బూ, నమిత తర్వాత అంతటి ఛరిష్మా ఉన్న హనీ మాత్రం ఇలా గుడి కట్టడం సరికాదని వారించే యత్నం చేస్తోంది. ప్రస్తుతం తెలుగులో రెండు, తమిళ్‌లో 4 సినిమాలు చేస్తోంది హనీ.



హన్సిక



శ్రియ

# ఐటం సాంగ్....

ఇప్పటికే దక్షిణాదిన తన ఐటమ్‌లతో మురిపించిన..అందాల శ్రియ బాలీవుడ్‌లో ఓ ఐటం సాంగ్ చేస్తోంది. సినిమా పేరు 'జిల్లా ఘజియాబాద్'. వివేక్ ఒబెరాయ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ఆగస్టులో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. గజియాబాద్‌లోని రెండు గ్యాంగ్‌ల మధ్య ఆధిపత్య పోరు నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని సమాచారం.

# బండ్ల గణేష్‌కు భారీ ఆఫర్!



గబ్బర్‌సింగ్' ఘనవిజయంతో ఉబ్బితబ్బిబ్బవుతున్న నిర్మాత బండ్ల గణేష్‌కి భారీ ఆఫర్ తగిలిందని ఫిలింనగర్ సమాచారం. దర్శకుడు పూరి జగన్నాథ్‌తో ఓ సినిమా చేయాలని ఎన్నాళ్లనుంచో తపిస్తున్న గణేష్‌కి అనుకోకుండా పూరి రెండు సినిమాలు చేయడానికి ఒకే చెప్పాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాలకు స్క్రిప్టు పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని సమాచారం. అయితే వీటిలో ఏ హీరోలు నటిస్తారన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. ఏది ఏమైనా ప్రాజెక్ట్స్ మాత్రం వచ్చే ఏడాదిలో పూర్తి చేస్తారట.

# రీమేక్ అసెంబ్లీ రౌడీ?

బ్లాక్‌బస్టర్ హిట్ 'అసెంబ్లీ రౌడీ' రీమేక్‌లో మంచు విష్ణు నటిస్తారని సమాచారం. డా॥ఎం.మోహన్‌బాబు హీరోగా బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన 'అసెంబ్లీ రౌడీ'1991లో విడుదలై సెన్సేషనల్ హిట్ సాధించింది. ఆ సినిమాతోనే మోహన్‌బాబుకు హీరోగా స్టార్‌డమ్ పెరిగింది. దివ్యభారతి ఈ చిత్రంలో కథానాయికగా నటించారు. కీ.శే.జగ్గయ్య, అన్నపూర్ణ, బ్రహ్మానందం తదితరులు ముఖ్యపాత్రలలో నటించారు. అయితే ప్రస్తుత రీమేక్‌లో దివ్యభారతి పాత్ర ఎవరు పోషిస్తారనేది ఆసక్తికరం. విష్ణు తన తండ్రి స్థాయిలో ఆహార్యంతో ఆకట్టుకోవాలంటే ..ఇప్పటినుంచే రూపురేఖలు, అభినయం, ఆహార్యం..అన్నిటా రాటుదేలాల్సిందేనని ఫిలింనగర్‌లో ఆసక్తికర చర్చ సాగుతోంది.



మంచు విష్ణు

# బాలీవుడ్‌కు అమలా...



ప్రస్తుతం బాలీవుడ్ జనం నాలో దీపిక పదుకొనె, ప్రియాంక చోప్రాలను చూసుకుంటున్నారు" అంటూ గొప్పలు పోయింది అమలాపాల్. ఈ ముద్దుగుమ్మ త్వరలో బాలీవుడ్ కెళుతోందని సమాచారం. ప్రఖ్యాత ఫిలింఫేర్ మ్యాగజైన్ కోసం ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "నేను కూడా అసిన్, కాజల్‌లా నటించగలను. హిందీకి పనికొస్తాను. అది నా డ్రీమ్ కూడా" అంది. ప్రస్తుతం రామ్‌చరణ్ హీరోగా వి.వి.వినాయక్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో ఈ భామ నటిస్తోంది.

# హీరోయిన్స్ బ్రాండెడ్ క్వీన్స్

**"వేడి ఉన్నప్పుడే లాగించేయాలి ఏదైనా! క్రేజు తరగనప్పుడే సైడు కోసేయాలి' ఈ సూత్రాన్ని, ధర్మాన్ని నమ్మిన ఏ తరాకామణి అయినా సాధ్యమైనంత వేగంగా అవకాశాన్ని..క్యాష్ చేసుకోవడానికి ఏమాత్రం వెనుకంజ వేయరు. బ్రాండింగులో సైడు కోసేస్తున్న అలాంటి ఓ ఆరుగురు కథానాయికల బ్రాండ్ ప్రచారంపై ఓ నజర్....**



అమలాపాల్



హన్సిక

**అమలాపాల్:** దక్షిణాది ప్రేక్షకుడి నాడి వేగంగా పసిగట్టేసిన అందాల ముద్దుగుమ్మ అమలాపాల్. గ్లామర్ ఒలకబోస్తూనే, అభినయం ప్రదర్శిస్తున్న ఈ 'మైనా'..బ్రాండింగులోనూ చాలా చురుగ్గా కదులుతోంది. ప్రస్తుతం ఈ భామ బంగారు ఆభరణాల ప్రచారంలో జోరందుకుంది. చెన్నైలో ఎక్కడబడితే అక్కడ ఇబ్బడిముబ్బడిగా నగల దుకాణాలను తెరిపించేస్తోంది. ఇటీవలే 'నాథెల్లాస్' జువెలరీ షోరూమ్ ప్రారంభించి సెంటర్‌ఆఫ్ ఎట్రాక్షన్ అయింది. ఈ వేడుకలో ఐశ్వర్య ధనుష్, లత రజనీకాంత్ పాల్గొన్నారు.

**హన్సిక:** తంబిలతో వరుసగా హిట్లు అందుకుంటూ ముందుకు దూసుకుపోతోంది హనీ. అంతే స్పీడుగా..వ్యాపార ప్రకటనల్లోనూ దూకుడు ప్రదర్శిస్తోంది. ఇటీవలే ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా సంతకం చేసి ప్రచారం కూడా చేస్తోంది. మరిన్ని వ్యాపార ఉత్పత్తుల కంపెనీలతోనూ ఒప్పందాలు కుదుర్చుకుంది ఈ భామ.

**త్రిష:** చింతాకు కళ్లను గిర గిరా తిప్పి కుర్ర గుండెల్లో జివ్వుమనిపించే సొగసరి త్రిషమ్మ. ఈ భామ ఎన్టీఆర్ సరసన 'దమ్ము'లో నటించినా..ఏజ్ బార్ తెరపై స్పష్టమైపోయింది. దాంతో అంతగా ఆకట్టుకోలేకపోయిందా సినిమా. అయితే బ్రాండ్ ప్రచారంలో మాత్రం త్రిష హవా ఏమాత్రం తగ్గలేదు. వరుసగా ప్రఖ్యాత సంస్థలకు ప్రచారం చేస్తూనే ఉంది. ఇటీవలే మ్యాడీ (మాధవన్) తో కలిసి 'రామీ మాల్'ను ప్రారంభించింది.

**ఆండ్రియా జెరోమి:** 'యుగానికి ఒక్కడు'తో హాటీబ్యూటీగా పేరుతెచ్చుకున్న ఈ గ్లామరస్ తార కూడా జువెలరీ షాపుల ఓపెనింగుల్లో చాలా స్పీడుగా ఉంది. ప్రస్తుతం ఈ భామ కమల్‌హాసన్ స్వీయదర్శకత్వంలో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'విశ్వరూపం'లో నటిస్తోంది.

**సోనియా అగర్వాల్:** '7/జి బృందావన కాలనీ' చిత్రంతోయువత హృదయాలను దోచిన ఈ ముద్దుగుమ్మ...ఆపై దర్శకుడు సెల్వరాఘవన్‌ని పెళ్లాడి..వెనువెంటనే విడిపోయి కలకలం సృష్టించింది. ఇటీవలే సినిమాల్లో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించినా అవకాశాలు అంతంతమాత్రమే. ప్రస్తుతం ఓ మ్యూజిక్ స్కూల్‌ను ప్రారంభించి స్వయంగా బ్రాండింగ్ చేస్తోంది ఈ భామ. మ్యూజిక్ డైరెక్టర్ హ్యారిస్ జైరాజ్ ఈ స్కూలుని ప్రారంభించారు.

**స్నేహ:** పెళ్లయ్యాక కూడా మునుపటిని మించి నిగనిగల నిగారింపుతో ఆకట్టుకుంటున్న భామ స్నేహ. తన ప్రియ సఖుడు, కథానాయకుడు ప్రసన్నతో కలిసి వెడ్డింగ్ మాల్స్ ఓపెనింగులకు తెగ తిరుగుతోందీ భామ. ఒకటే రిబ్బన్ కటింగులు సుమీ!

-కొంతం శివాజీ



సోనియా అగర్వాల్



ఆండ్రియా జెరోమి



స్నేహ



త్రిష

సూర్య చిత్ర
22 శుక్రవారం జూన్ 2012





# వానా...వందనం

**మండుటెండలు సడలిపోయాయి...నల్లమబ్బులు కమ్ముకున్నాయి. రుతుపవనాలు మెల్లిగా తాకాయి. ఒక్కసారిగా శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. జిహ్వాచాపల్యం ఉన్నవాళ్లు నోటికి వేడివేడిగా ఏదో ఒకటి చేయించుకుని తింటుంటారు. ఇక బజార్లో వేడివేడిగా వేసే మిర్చిబజ్జీలు, బొగ్గుల కుంపటిపై వెచ్చగా కాల్చే మొక్కజొన్న పొత్తులు తింటూ వర్షాకాలాన్ని తెగ ఎంజాయ్ చేస్తుంటారు. మందు బాబులయితే సాయంకాలం ఇంటికెళ్లేటప్పుడే తమతో పాటు బాటిల్స్‌ను తీసుకుపోయి ఇంట్లో వేడిగా ఏదో ఒకటి నములుతూ మందును ఆస్వాదించేస్తుంటారు. మరి శృంగార ప్రియులు మాత్రం హీరోయిన్ వర్షంలో తడిసి తమ అందాలను ఆరబోయాలని అటువంటి సినిమాలను ఏరికోరి మరీ చూసేస్తుంటారు. ఒకప్పుడు ఈ వర్షం పాటలకు యమ గిరాకీ ఉండేది. క్రమంగా ఐటం సాం గుల హెూరులో పడి వర్షం పాటలకు కొద్దిగా ప్రాధాన్యత తగ్గింది. అయితే నిన్న మొన్నటి రచ్చ సినిమాలో వానావానా వెల్లువాయే సినిమాతో మళ్లీ వానపాటలు తెలుగు చిత్రసీమలో ఊపం దుకున్నాయి. త్వరలో రానున్న మరికొన్ని చిత్రాలలో సైతం ఇటు వంటి వర్షం పాటలను ఏరికోరి మరీ పెట్టిస్తున్నారు నిర్మాతలు...**

ఇంద్రధనస్సులో ఏడు రంగులున్నాయి. నవరసాలు పండించే నటనలో మాత్రం తొమ్మిది రసాలున్నాయి. వాటిలో ఏ రసాన్ని పండించడానికైనా అతికినట్టు సరిపోయేది శృంగార రసమే. శృంగార రసానికి రసస్ఫూర్తిని కలిగించేవి ఒక్క వానదృశ్యాలే. మన సినిమాలలో రొమాన్స్ నుంచి ఫైటింగ్ వరకు ఏదైనా సరే వర్షం ఎఫెక్ట్‌లో తీస్తే ఆ దృశ్యానికి అది డెప్త్ పెంచుతుంది. మన తెలుగు సినిమాలలో వర్షం పాటలకు ఆదిగురువుగా చెప్పే పాట ఏదైనా ఉన్నది అంటే...ఆత్మబలం చిత్రంలో 'చిటపట చినుకులు పడుతూ ఉంటే' పాటను ముందుగా చెబుతారు అంతా. అలాగే హిందీ సినిమాలలో ఒక్కప్పుడు రాజ్‌కపూర్ నటించిన శ్రీ 420 చిత్రంలో 'ప్యార్ హువా..ఇక్‌రార్ హువా' పాటను చెబుతారు. ఈ చిత్రాలు విడుదలై ఐదు దశాబ్దాలు దాటినా ఇంకా ప్రేక్షకులు చెప్పుకునే స్థాయిలో ఉన్నాయంటే ఆ పాటల స్థాయిని అర్థం చేసుకోవచ్చు. అయితే పాటలకే ఈ వానలు పరిమితమా అనుకుంటే తప్పే. కొంతమంది క్రియేటివ్ దర్శకులు ఎక్కువగా తమ సన్నివేశాలను బాగా ఎఫెక్టివ్‌గా చూపించడానికి వర్షంలో ఫైటింగ్ సన్నివేశాలు, సీరియస్ సన్నివేశాలు చూపిస్తుంటారు. ఎన్‌టిఆర్, శ్రీదేవి 'వేటగాడు' చిత్రంలో పాడుకున్న ఆకుచాటు పిందె తడిసె...కోకమాటు పిల్ల తడిసె' పాట నేటికీ కొత్తదనాన్ని నింపుకుని విన్నకొద్దీ మళ్లీ వినాలనిపిస్తుంది.

ఉద్వేగభరిత సన్నివేశాల్లో వర్షం ప్రధాన పాత్ర వహిస్తుందని చెప్పవచ్చు. ముఖ్యంగా ప్రేమికులు విడిపోయినప్పుడు, ఇంటి ముందు నిలబడి హీరో లేక హీరోయిన్ తమ పంతం నెగ్గించుకునే సన్నివేషాలు, హీరోహీరోయిన్ల నిరీక్షణలో టెన్షన్ సృష్టించేందుకు...ఇలా కొన్ని ప్రత్యేక దృశ్యాల్లో వాన జోరు ఎక్కువే కనిపిస్తుంది తెలుగు సినిమాల్లో. కొన్ని హిట్ సినిమాల్లో మొదటిసారి హీరోయిన్‌ను వర్షంలో చూస్తాడు హీరో.... చిటపట చినుకుల శబ్దంతో పాటు ఆ తడి స్పర్శకు అతనిలోని ప్రేమికుడు ఒక్కసారిగా నిద్రలేస్తాడు. ప్రేమ అనేది వ్యక్తీకరించలేని భావమని ఎవరన్నారు అనిపిస్తుంది వర్షంలో తొలిచూపు ప్రేమ సన్నివేశాలు చూసినప్పుడు. అదీ వాన గొప్పతనం! అయితే అదే ప్రేమికులు ఏదైనా కారణంతో విడిపోతున్నప్పుడు కూడా ఆ భావోద్వేగాలన్నీ వానతో ముడిపెడితేగానీ రక్తికట్టవు. కన్నీటిని దాచడానికి వర్షంలో నిలబడ్డ హీరోను, జోరున కురుస్తున్న వానతో పాటు భోరున ఏడుస్తూ పరుగెత్తుతున్న హీరోయిన్ మధ్య వీడ్కోలు ప్రేమను చూసి ప్రేక్షకుడు కూడా ఆ చినుకుల ముసురుతో ఉద్వేగభరితుడవుతాడు. అప్పటి ఎవర్‌గ్రీన్ అక్కినేని నాగేశ్వరరావు కాలం నుంచి ఇప్పటి నాగచైతన్య కాలం వరకూ ప్రతి ఒక్క హీరో పాటలోనో....ఫైట్స్‌లోనో వర్షాన్ని టచ్ చేసినవాళ్లే కావడం విశేషం. చత్రపతి సినిమాలో వర్షం ఎఫెక్ట్‌లో ప్రభాస్ చేసిన ఫైట్లు ఇంటర్వెల్ బ్యాంగ్‌లో వచ్చే వర్షం సీన్...ఆ సీన్‌లో చెప్పే డైలాగ్ ఎంతో థ్రిల్ కలిగిస్తుంది. అలాగే ఒక్కడు చిత్రంలో మహేష్‌బాబు హీరోయిన్ భూమికను కాపాడే సన్నివేశమంతా వర్షంలోనే చిత్రీకరించారు. అలాగే క్లైమాక్స్ ఫైట్ అంతా వర్షంలోనే సాగుతుంది. చిరుతలో రామ్‌చరణ్ వర్షం ఎఫెక్ట్‌లో చేసిన ఫైట్ ప్రేక్షకులను ఉద్వేగభరితుల్ని చేస్తుంది.

ఇక హీరోయిన్ అందాలను ద్విగుణీకృతం చేసి చూపించేది వానే. ఒకనాటి సావిత్రి, కృష్ణకుమారి నుంచి నేటి తమన్నా, కాజల్ అగర్వాల్ దాకా అందరూ తడిసి తమ షోకులను ఆరబోసిన హీరోయిన్లే.

-నందూరి రవిశంకర్,
ఫొటోలు-పర్వతనేని రాంబాబు



శ్రియ



నయనతార







## కొన్ని వాన పాటలు

1. ఆకు చాటు పిందె తడిసె(వేటగాడు)
2. మెల్లగా కరగనీ రెండు మనసుల దూరం( వర్షం)
3. చిటపట చినుకులు పడుతూ ఉంటే (ఆత్మబలం)
4. చినుకు చినుకు అందియలో (మాయలోడు)
5. వానా వానా వెల్లువాయె (గ్యాంగ్ లీడర్)
6, కిటుకులు తెలిపిన చిటపట చినుకులు( ఘరానా మొగుడు)
7. కొండమ్మ కోనమ్మ మెచ్చిందిలే (గీతాంజలి)
8. ఓ వాన పడితే (మెరుపు కలలు)
9. స్వాతి చినుకు సందెవేళలో( ఆఖరిపోరాటం)
10. అరెరే వాన (ఆవారా)
11.కురిసింది వానా నా గుండెలోనా..(వాన)
12.చిటపటచినుకుల మేళం...(బంగారుబొమ్మలు)
13.స్వాతిలో ముత్యమంటి...(బంగారు బుల్లోడు)
14. చిటపటా చినుకులు... (ఏజెంట్ గోపి)
15. వానకాదు వానకాదు వరదా రాజా (భాగ్యచక్రం)



చార్మి



అనుష్క



తమన్నా



నమిత



ఇషాచావ్లా



సూర్య చిత్ర
22 శుక్రవారం జూన్ 2012

# వానా...వందనం





శ్రియ



నయనతార

**మండుటెండలు సడలిపోయాయి...నల్లమబ్బులు కమ్ముకున్నాయి. రుతుపవనాలు మెల్లిగా తాకాయి. ఒక్కసారిగా శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. జిహ్వాచాపల్యం ఉన్నవాళ్లు నోటికి వేడివేడిగా ఏదో ఒకటి చేయించుకుని తింటుంటారు. ఇక బజార్లో వేడివేడిగా వేసే మిర్చిబజ్జీలు, బొగ్గుల కుంపటిపై వెచ్చగా కాల్చే మొక్కజొన్న పొత్తులు తింటూ వర్షాకాలాన్ని తెగ ఎంజాయ్ చేస్తుంటారు. మందు బాబులయితే సాయంకాలం ఇంటికెళ్లేటప్పుడే తమతో పాటు బాటిల్స్‌ను తీసుకుపోయి ఇంట్లో వేడిగా ఏదో ఒకటి నములుతూ మందును ఆస్వాదించేస్తుంటారు. మరి శృంగార ప్రియులు మాత్రం హీరోయిన్ వర్షంలో తడిసి తమ అందాలను ఆరబోయాలని అటువంటి సినిమాలను ఏరికోరి మరీ చూసేస్తుంటారు. ఒకప్పుడు ఈ వర్షం పాటలకు యమ గిరాకీ ఉండేది. క్రమంగా ఐటం సాం గుల హొరులో పడి వర్షం పాటలకు కొద్దిగా ప్రాధాన్యత తగ్గింది. అయితే నిన్న మొన్నటి రచ్చ సినిమాలో వానావానా వెల్లువాయే సినిమాతో మళ్లీ వానపాటలు తెలుగు చిత్రసీమలో ఊపం దుకున్నాయి. త్వరలో రానున్న మరికొన్ని చిత్రాలలో సైతం ఇటు వంటి వర్షం పాటలను ఏరికోరి మరీ పెట్టిస్తున్నారు నిర్మాతలు...**

ఇంద్రధనస్సులో ఏడు రంగులున్నాయి. నవరసాలు పండించే నటనలో మాత్రం తొమ్మిది రసాలున్నాయి. వాటిలో ఏ రసాన్ని పండించడానికైనా అతికినట్టు సరిపోయేది శృంగార రసమే. శృంగార రసానికి రసస్ఫూర్తిని కలిగించేవి ఒక్క వానదృశ్యాలే. మన సినిమాలలో రొమాన్స్ నుంచి ఫైటింగ్ వరకు ఏదైనా సరే వర్షం ఎఫెక్ట్‌లో తీస్తే ఆ దృశ్యానికి అది డెప్త్ పెంచుతుంది. మన తెలుగు సినిమాలలో వర్షం పాటలకు ఆదిగురువుగా చెప్పే పాట ఏదైనా ఉన్నది అంటే...ఆత్మబలం చిత్రంలో 'చిటపట చినుకులు పడుతూ ఉంటే' పాటను ముందుగా చెబుతారు అంతా. అలాగే హిందీ సినిమాలలో ఒక్కప్పుడు రాజ్‌కపూర్ నటించిన శ్రీ 420 చిత్రంలో 'ప్యార్ హువా..ఇక్‌రార్ హువా' పాటను చెబుతారు. ఈ చిత్రాలు విడుదలై ఐదు దశాబ్దాలు దాటినా ఇంకా ప్రేక్షకులు చెప్పుకునే స్థాయిలో ఉన్నాయంటే ఆ పాటల స్థాయిని అర్థం చేసుకోవచ్చు. అయితే పాటలకే ఈ వానలు పరిమితమా అనుకుంటే తప్పే. కొంతమంది క్రియేటివ్ దర్శకులు ఎక్కువగా తమ సన్నివేశాలను బాగా ఎఫెక్టివ్‌గా చూపించడానికి వర్షంలో ఫైటింగ్ సన్నివేశాలు, సీరియస్ సన్నివేశాలు చూపిస్తుంటారు. ఎన్‌టిఆర్, శ్రీదేవి 'వేటగాడు' చిత్రంలో పాడుకున్న ఆకుచాటు పిందె తడిసె...కోకమాటు పిల్ల తడిసె' పాట నేటికీ కొత్తదనాన్ని నింపుకుని విన్నకొద్దీ మళ్లీ వినాలనిపిస్తుంది.

ఉద్వేగభరిత సన్నివేశాల్లో వర్షం ప్రధాన పాత్ర వహిస్తుందని చెప్పవచ్చు. ముఖ్యంగా ప్రేమికులు విడిపోయినప్పుడు, ఇంటి ముందు నిలబడి హీరో లేక హీరోయిన్ తమ పంతం నెగ్గించుకునే సన్నివేషాలు, హీరోహీరోయిన్ల నిరీక్షణలో టెన్షన్ సృష్టించేందుకు...ఇలా కొన్ని ప్రత్యేక దృశ్యాల్లో వాన జోరు ఎక్కువే కనిపిస్తుంది తెలుగు సినిమాల్లో. కొన్ని హిట్ సినిమాల్లో మొదటిసారి హీరోయిన్‌ను వర్షంలో చూస్తాడు హీరో.... చిటపట చినుకుల శబ్దంతో పాటు ఆ తడి స్పర్శకు అతనిలోని ప్రేమికుడు ఒక్కసారిగా నిద్రలేస్తాడు. ప్రేమ అనేది వ్యక్తీకరించలేని భావమని ఎవరన్నారు అనిపిస్తుంది వర్షంలో తొలిచూపు ప్రేమ సన్నివేశాలు చూసినప్పుడు. అదీ వాన గొప్పతనం! అయితే అదే ప్రేమికులు ఏదైనా కారణంతో విడిపోతున్నప్పుడు కూడా ఆ భావోద్వేగాలన్నీ వానతో ముడిపెడితేగానీ రక్తికట్టవు. కన్నీటిని దాచడానికి వర్షంలో నిలబడ్డ హీరోను, జోరున కురుస్తున్న వానతో పాటు భోరున ఏడుస్తూ పరుగెత్తుతున్న హీరోయిన్ మధ్య వీడ్కోలు ప్రేమను చూసి ప్రేక్షకుడు కూడా ఆ చినుకుల ముసురుతో ఉద్వేగభరితుడవుతాడు. అప్పటి ఎవర్‌గ్రీన్ అక్కినేని నాగేశ్వరరావు కాలం నుంచి ఇప్పటి నాగచైతన్య కాలం వరకూ ప్రతి ఒక్క హీరో పాటలోనో....ఫైట్స్‌లోనో వర్షాన్ని టచ్ చేసినవాళ్లే కావడం విశేషం. చత్రపతి సినిమాలో వర్షం ఎఫెక్ట్‌లో ప్రభాస్ చేసిన ఫైట్లు ఇంటర్వెల్ బ్యాంగ్‌లో వచ్చే వర్షం సీన్...ఆ సీన్‌లో చెప్పే డైలాగ్ ఎంతో థ్రిల్ కలిగిస్తుంది. అలాగే ఒక్కడు చిత్రంలో మహేష్‌బాబు హీరోయిన్ భూమికను కాపాడే సన్నివేశమంతా వర్షంలోనే చిత్రీకరించారు. అలాగే క్లైమాక్స్ ఫైట్ అంతా వర్షంలోనే సాగుతుంది. చిరుతలో రామ్‌చరణ్ వర్షం ఎఫెక్ట్‌లో చేసిన ఫైట్ ప్రేక్షకులను ఉద్వేగభరితుల్ని చేస్తుంది.

ఇక హీరోయిన్ అందాలను ద్విగుణీకృతం చేసి చూపించేది వానే. ఒకనాటి సావిత్రి, కృష్ణకుమారి నుంచి నేటి తమన్నా, కాజల్ అగర్వాల్ దాకా అందరూ తడిసి తమ షోకులను ఆరబోసిన హీరోయిన్లే.

–నందూరి రవిశంకర్,
ఫొటోలు–పర్వతనేని రాంబాబు



## కొన్ని వాన పాటలు

1. ఆకు చాటు పిందె తడిసె(వేటగాడు)
2. మెల్లగా కరగనీ రెండు మనసుల దూరం( వర్షం)
3. చిటపట చినుకులు పడుతూ ఉంటే (ఆత్మబలం)
4. చినుకు చినుకు అందియలో (మాయలోడు)
5. వానా వానా వెల్లువాయె (గ్యాంగ్ లీడర్)
6, కిటుకులు తెలిపిన చిటపట చినుకులు( ఘరానా మొగుడు)
7. కొండమ్మ కోనమ్మ మెచ్చిందిలే (గీతాంజలి)
8. ఓ వాన పడితే (మెరుపు కలలు)
9. స్వాతి చినుకు సందెవేళలో( ఆఖరిపోరాటం)
10. అరెరే వాన (ఆవారా)
11.కురిసింది వానా నా గుండెలోనా..(వాన)
12.చిటపటచినుకుల మేళం...(బంగారుబొమ్మలు)
13.స్వాతిలో ముత్యమంటి...(బంగారు బుల్లోడు)
14. చిటపటా చినుకులు... (ఏజెంట్ గోపి)
15. వానకాదు వానకాదు వరదా రాజా (భాగ్యచక్రం)







చార్మి



అనుష్క



తమన్నా



నమిత



ఇషాచావ్లా



# జులాయి

అమ్మా నాన్న చెప్పిన మాట వినకపోతే..జులాయి. చదువు సంధ్య మాని అమ్మాయి వెంటపడితే...జులాయి. ఎదుటివారికి నచ్చే ఏ పనీ చేయకపోయినా జులాయే. ఈ సృష్టిలోని అన్ని అవలక్షణాలను ముద్దగా చేసి విగ్రహాన్ని ఆవిష్కరిస్తే ఆ రూపం ఓ జులాయి. అయితే బాధ్యత తెలిసిన జులాయిలు ఉంటారు. వారు సునాయాసంగా వెండితెరకెక్కుతారు. ఆ కోవలోనే అల్లు అర్జున్ 'జులాయి' కుర్రాడయ్యాడు. వెండితెరపై ఆ రకం వేషాలతో అలరించడానికి త్వరలోనే మనముందుకు వచ్చేస్తున్నాడు. ఇలియానా కథానాయికగా నటిస్తోంది. డా॥రాజేంద్రప్రసాద్ ఓ కీలకపాత్ర పోషిస్తున్నారు. త్రివిక్రమ్ దర్శకుడిగా..డి.వి.వి.దానయ్య సమర్పణలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎన్.రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ■





## ఫంక్షన్స్



## మా అవార్డుల వేడుక

దూకుడు నా సినీ జీవితంలో ప్రత్యేకమైన చిత్రం. ఈమధ్య టీవీలో వస్తుంటే మళ్లీ చూశా. అప్పుడు కూడా ప్రతి సన్నివేశం ఆస్వాదించాను అన్నారు మహేష్‌బాబు. ఆయన నటించిన 'దూకుడు' చిత్రానికిగానూ ఆయన ఉత్తమ నటుడిగా 'మా' సినిమా అవార్డు అందుకొన్నారు. ఈ సందర్భంగా మహేష్ ఇలా స్పందించారు. అలాగే 'ఇద్దరు అగ్రనటుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం ఆనందాన్నిచ్చింది. ఆదివా రం హైదరాబాద్‌లో మా సినిమా అవార్డ్స్-2012 కార్యక్రమం జరిగింది. చిరంజీవి, నాగార్జున చేతుల మీదుగా మహేష్‌బాబు అవార్డు స్వీకరించారు. జీవిత సాఫల్య పురస్కారం ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావుకి దక్కింది. ■





# తమిళం

## శివపుత్రుడికి మండింది!

కథా వైవిధ్యం..., వస్తు వైవిధ్యం...,పాత్రల వైవిధ్యం...,లొకేషన్ వైవిధ్యం,..ఇన్ని విషయాలకు ప్రాధాన్యతనిచ్చి సినిమా తీసే దర్శకుడు బాల. దర్శకులందరిలో అతడు వెరీస్పెషల్. తాపట్టిన కుందేటికి మూడే కాళ్లన్న చందాన బాలా ఎవడి మాట వినక తనదైన వైవిధ్యాన్ని చాటుకుంటుంటారు. ఆ కోవలోనే శివపుత్రుడు, నేను దేవుణ్ణి, వాడు-వీడు వంటి విభిన్న చిత్రాలను అందించారు. తాజాగా మరో విభిన్న చిత్రాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈసారి సినిమా పేరు 'పరదేశి'. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. ఈ చిత్రంలో పవర్‌స్టార్‌గా పిలువబడే శ్రీనివాసన్‌కి ఓ పాత్రనిచ్చారు. అయితే సదరు పవర్‌స్టార్ షూటింగ్ లొకేషన్‌లో మంది మార్బలంతో బలప్రదర్శన చేసే ప్రయత్నం చేశారు. సెట్స్‌కి నేరుగా అనుచరఅభిమానగణాలతో వచ్చారు. దాంతో షూటింగుకి పెద్ద అవాంతరం ఏర్పడిందిట. అసలే కఠినాత్ముడు..బాలా ఒక్కసారిగా ఫైరైపోయారట. చడీచప్పుడు లేకుండా సదరు పవర్‌స్టార్ అనుచరులతో సహా అక్కడి నుంచి ఉడాయించారని సమాచారం.



పూజ

## విశ్వరూపం'లో సైంటిస్ట్ !

"గతంలో నేను నటించిన సినిమాల్లోలా స్టంట్‌లు చేయలేదు. ఇప్పుడు ఓ సైంటిస్టుగా నటించాను. కమల్ సర్‌తో కలిసి 'విశ్వరూపం'లో నటించడం నా అదృష్టం. కల నిజమైంది" అంటూ సంబరపడిపోతున్నారు పూజ. అంజానా అంజానీ' చిత్రంలో సహాయనటి పాత్రలో నటించిన ఈ భామ పలు హాలీవుడ్ చిత్రాల్లో యాక్షన్ పండించింది. తాజాగా పద్మశ్రీ కమల్‌హాసన్ 'విశ్వరూపం'లో ఓ చక్కని అవకాశాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూజ పైవిధంగా తన ఆనందాన్ని వెలిబుచ్చారు. గత జన్మలో చేసిన మంచి పనులే ఈ జన్మలో నాకు ఈ అవకాశాన్ని తెచ్చాయంటూ ఉబ్బితబ్బిబ్బవుతోంది సుందరి.

## ముద్దుల్లో హల్‌చల్!

హన్సిక, అంజలి..బొద్దయిన ముద్దుగుమ్మలిద్దరూ! ఈ భామలిద్దరూ తమిళపరిశ్రమలో హాట్ టాపిక్. ఒకే చిత్రంలో ఒకే హీరోతో రొమాన్స్ చేయ బోతుండడమే అందుకు కారణం. ఆర్య హీరోగా ఆర్.కన్నన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'సెట్టై' చిత్రంలో వేడెక్కించే సన్నివేశాల్లో నటిస్తున్నారు ఈ భామలు. ఆర్యతో అదరచుంబన సన్నివేశాల్లో నటిస్తున్నారు. ఆర్.కన్నన్ ఈ సన్నివేశాల గురించి మాట్లాడుతూ "హిందీ సినిమా ఢిల్లీ బెల్లీకి రీమేక్ ఇది. ఆ చిత్రంలో ఉన్నట్టే లిప్‌లాక్ సన్నివేశాలను చిత్రీకరించనున్నాం. అయితే నా సినిమాలు చిన్నపిల్లలు సైతం చూడాలనేది నియమం. ఆ మేరకు ముద్దు సన్నివేశాలను చాలా జాగ్రత్తగా తెరకెక్కించనున్నాం. దానికోసం త్వరలో ముంబై వెళుతున్నాం. నాయకానాయికల మధ్య సన్నివేశాలు చాలా రొమాంటిక్‌గా ఉంటాయి" అని తెలిపారు.



అంజలి

# మలయాళం

## 'ఏనుగు దంతాలు' అంతపని చేశాయి!

ఇంట్లో ఏనుగు దంతాలు అలంకరించినం దుకు మోహ న్‌లాల్‌పై కేసు నమోదైంది. ఇటీవల ఆదాయపు పన్ను శాఖ అధికారులు లాల్ ఇంటిపై జరిపిన దాడిలో ఇది ప్రత్యేక కేసుగా నమోదైంది. వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం.. వన్యమృగాల శరీరభాగాలు లేదా దంతాలను ఇంటి ఆవరణం సోకుల కోసం ఉపయోగించడం నేరం. సూపర్‌స్టార్ మోహన్‌లాల్ సహా మెగాస్టార్ మమ్ముట్టి ఇంట్లోనూ ఇటీవల ఐటీ సోదాలు జరిగాయి. మరికొందరు బిజినెస్ మ్యాగ్నెట్ల ఇళ్లను ఐటీ అధికారులు ఏకకాలంలో జల్లెడ పెట్టి..అనధికారిక ఆస్తులను గుర్తించడం సిటీలో చర్చనీయాంశమైంది.

## సత్యసాయి పాత్రలో మాయామోహిని!

'మాయామోహిని'తో మలయాళ చిత్రసీమలో హాట్‌టాపిక్ అయిన దిలీప్ ఈసారి 'సత్య సాయిబాబా' పాత్రలో నటించనున్నారని సమాచారం. తెలుగు దర్శకుడు కోడి రామకృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. రతినిర్వేదం' ఫేం శ్రీజిత్ విజయ్ ...బాల సత్యసాయి పాత్రలో కనిపిస్తారు. దిలీప్ ఈ చిత్రానికి భారీమొత్తాన్ని అందుకోనున్నారని, వచ్చే ఏడాదిన సినిమా సెట్స్‌కెళ్లనుందని తెలుస్తోంది. దర్శకనిర్మాతలు తొలుత ఈ పాత్రకోసం సూపర్‌స్టార్ మోహన్‌లాల్‌ని సంప్రదించినా వీలుపడలేదు. దక్షిణాది అన్ని భాషలలో ఈ చిత్రాన్ని నిర్మిస్తారని సమాచారం

## పద్మప్రియ ఐటమ్ సాంగ్!

రింగులజుత్తు చిన్నది నిత్యమీనన్ సినిమాలో తెలుగమ్మాయి పద్మప్రియ ఓ ఐటంసాంగ్‌లో నర్తిస్తోంది. సినిమాపేరు 'బ్యాచిలర్ పార్టీ'. అమల్ నీరద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే ఆసిఫ్ అలీ– నిత్యామీనన్ జంటపై ఓ పాటను మున్నార్ పరిసరాల్లో చిత్రీకరించారు. ఇదే చిత్రానికి పద్మప్రియ గ్లామ ర్‌ను జోడించే ప్రయత్నంలో భాగంగా ఓ ఘాటైన ఐటమ్ సాంగ్‌ను చిత్రీకరించాలని దర్శకుడు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై చర్చలు సాగుతున్నాయి.




పద్మప్రియ

నిత్యామీనన్

# కన్నడం

## భగీరథి గొప్ప ప్రయోగం!

ప్రఖ్యాత కన్నడ రచయిత ప్రొఫెసర్ బరగూర్ రామచంద్రప్ప దర్శకత్వం వహించిన చిత్రం 'భగీరథి'. భావన, కిశోర్, తార, శ్రీనాథ్ ప్రధానపాత్రధారులన. ప్రఖ్యాత కన్నడ జానపద గీతం 'కరేగె హారా..' ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది. గ్రామం సుభిక్షంగా ఉండాలంటే ఎవరైనా ఓ మహిళ తనను తాను అర్పిం చుకోవాలి...అనేది కాన్సెప్ట్. భగీరథిగా భావన నటించారు. సరైన తాగునీరు లేక గ్రామప్రజలు అష్టకష్టాలు పడుతుంటారు. అలాంటి సమయంలో తన ఊరికోసం ఏదైనా చేయాలని తలుస్తుంది భగీరథి. వారికి తాగునీటిని వాటర్ ట్యాంకు ద్వారా అందించాలనేది ఆమె కల. అదే ఊరిలో అగ్రకులానికి చెందిన కుర్రాడు మాదేవరాయ. భగీరథి కలను నిజం చేయాలనుకుంటాడు. అందుకోసం తన తండ్రిని ఊరికోసం ఓ పెద్ద ట్యాంకు నిర్మాణం చేపట్టాలని అడుగుతాడు. ఆ క్రమంలోనే భగీరథి మాదేవరాయ ప్రేమిం చుకుంటారు. రెండు వేర్వేరు కులాల కు చెందిన వీరి వివాహానికి కులం అడ్డుగో డగా నిలుస్తుంది. అయితే ఎలాగోలా చివరికి ప్రేమ గెలిచి ..వివాహానికి పెద్దలు అంగీకరి స్తారు. ఊరి వాటర్ ట్యాంకు వద్ద వీరి వివాహం జరుగుతుంది. అయితే ఆ ఊరికి నీటికరువు తీర్చాలన్న భగీరథి కోరిక అలానే మిగిలిపోతుంది. ట్యాంకు నిర్మాణం జరిగినా వరుణుడు కరుణించక ట్యాంకు నిండదు. దాంతో ఆ గ్రామానికి చెందిన ఎవరైనా ఓ ఉత్తమ మహిళ గొడ్డలి వేటుకు బలైతే వరుణుడు కరుణిస్తాడని ఓ ఆచారం అమలులో ఉంది. దానికి భగీరథి సిద్ధపడుతుంది. చివరికి వర్షం పడిందా? లేదా? ట్యాంకు నిండిం దా? లేదా? అనేదే సినిమా. భగీరథి గా భావన అద్భుతంగా నటించిందని ప్రశంసలందు తున్నాయి. ఈ చిత్రంలో ఒక ఆర్టిఫిషియల్ ట్యాంక్‌ను గ్రాఫిక్స్‌లో సృష్టించారు. ఓ చక్కని ప్రయోగాత్మక చిత్రమిది. విజువల్ కంటే ఎక్కువ డైలాగులతో నడిచే చిత్రమిది. ■



## రాజ్‌కుమార్ జీవిత చరిత్ర

కీ.శే.డా॥రాజ్‌కుమార్... కన్నడ పరిశ్రమ దిక్కు, దిక్సూచి. ఆయన సుపుత్రలంతా ప్రస్తుతం అక్కడ అగ్రకథానాయకులుగా రాజ్యమేలుతున్న సంగతి తెలిసిందే. పునీత్ రాజ్‌కుమార్ (రాజ్‌కుమార్ రెండో తనయుడు) తండ్రి జీవితచరిత్రను ఆవిష్కరిస్తూ ఓ పుస్తకాన్ని రచించి ఇటీవలే మార్కెట్లోకి రిలీజ్ చేశారు. తన భార్య అశ్విని, ప్రకృతి బనవాసి సహాయంతో ఈ పుస్తకాన్ని పునీత్ రచించారు. పునీత్ తల్లి పార్వతమ్మ రాజ్‌కుమార్ ఈ పుస్తకాన్ని రిలీజ్ చేశారు. శివరాజ్‌కుమార్, రాఘవేంద్ర రాజ్‌కుమార్, తారా అనురాధ, రామచంద్రప్ప తదితరులు వేడుకలో పాల్గొన్నారు.



తనయులతో శ్రీమతి పార్వతమ్మ, కీ॥శే॥ రాజ్‌కుమార్ ఫొటో



# నట భాను తేజం


భానుప్రియ

ఒకప్పటి ప్రఖ్యాత సినీనటి. సంప్రదాయ నర్తకి. కళ్లతోనే భావాలను పలికించగలిగిన అభినేత్రి భానుప్రియ. 1980-1993 మధ్యకాలంలో ఆమె అనేక తెలుగు మరియు తమిళ చిత్రాలలో కథానాయికగా నటించారు. 1990లో కొన్ని బాలీవుడ్ చిత్రాలలో కూడా నటించారు ఆమె. భానుప్రియ 1967 జనవరి15న తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. భానుప్రియ సోదరి నిషాంతి కూడా శాంతిప్రియ అన్న పేరుతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. భానుప్రియ ప్రస్తుతం అమెరికాలో ఉంటూ, దక్షిణ భారతదేశ ప్రఖ్యాత శాస్త్రీయ నృత్యరీతులైన కూచిపూడి, మరియు భరతనాట్యం నందు శిక్షణ ఇస్తున్నారు. ఆల్చిప్పల్లాంటి కళ్ళు, వాలు జడతో బాపూ బొమ్మలా ఉండే భానుప్రియ దాదాపు 110 సినిమాలలో కథానాయికగా నటించి మెప్పించారు. అభిమానులు ఆమెను అభినవ శ్రీదేవిగా పిలుచుకుంటుంటారు.



**ప్రొఫైల్**

| | |
|---|---|
| పేరు | : భానుప్రియ, |
| జననము | : 1967, జనవరి 15న |
| మతము | : హిందూ -బ్రాహ్మిణ్ , |
| భర్త | : ఆదర్శ కౌశల్ , - ఫోటోగ్రాఫర్ (యు.యస్.ఎ.) |
| మామగారు | : సుమతి కౌశల్ - భరతనాట్యం ఆర్టిస్ట్ . |
| పిల్లలు | : ఒక కుమార్తె , |
| నివాసము | : చెన్నై, |
| సోదరి | : శాంతిప్రియ (నిశాంతి ) |

భావాలు ప్రకటించే నయనాలు, చక్కని నాసిక, పొందికగా ఉండే స్లిమ్ పెర్సనాల్టీ, నవ్వుని, కోపాన్ని, హాస్యాన్ని, అహంకారాన్ని అవసరానికి తగ్గట్టు పలికించే పెదవులు భానుప్రియకు పెట్టని ఆభరణాలు. భరత నాట్యం, కూచిపూడి నృత్యంతో శిక్షణ పొందడం ఆమెకు అదనపు ఆభరణం అయింది. రాజమండ్రికి చెందిన మంగభాను తొలుత తమిళ చిత్రరంగం దృష్టిలోనే పడింది.



భారతీరాజా దర్శకత్వంలో రూపొందిన 'మెల్ల పేసిన' ఆమె తొలిచిత్రం.

వంశీ దర్శకత్వంలో రూపొందిన 'సితార'తో తెలుగు తెరకు పరిచయం అయినా తెలుగులో ఆమె నటించిన తొలి చిత్రం 'ప్రేమ దీపాలు'. ఇది ఆలస్యంగా విడుదల కావడంతో 'సితార' ఆమె తొలి తెలుగు చిత్రం అయింది. 'సితార' అన్వేషణ, ఆలాపన, ప్రేమించు పెళ్ళాడు చిత్రాల్లో వంశీ ఆమె సోయగాలతో బాటు నటనా ప్రతిభను వెలికితీశారు. విశ్వనాధ్ దర్శకత్వం వహించిన 'స్వర్ణకమలం' చిత్రంలో శాస్త్రీయ నృత్యం కూడు గుడ్డ పెట్టదని, డబ్బులు యివ్వదని తలచే యువతిగా, వెంకటేష్‌ని ఇబ్బందుల పాలు చేయాలని ప్రయత్నించి ఇక్కట్లు పాలైన యువతిగా ప్రశంసలు పొందే నటన ప్రదర్శించింది. ప్రముఖ హీరోలందరితో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ చిత్రాల్లో నటించింది. హీరోయిన్ నుంచి క్యారెక్టర్ ఆర్టిస్టుగా మారి ఇప్పటివరకు 119 చిత్రాల్లో నటించారు ఆమె. భానుప్రియ వంశీ దర్శకత్వంలో వచ్చిన సితార సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. ఆ సినిమా మంచి విజయాన్ని సాధించింది. ఆ తరువాత విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన 'స్వర్ణకమలం'తో చక్కని అభినవ కౌశలమున్న కళాకారిణిగా మంచి గుర్తింపు తెచ్చుకొన్నారు. ఆమె సహజంగానే మంచి నాట్య కళాకారిణి. దర్శకుడు కె.విశ్వనాథ్ భానుప్రియలో దాగివున్న సంప్రదాయ కళను బయట ప్రపంచానికి తన సినిమా 'స్వర్ణకమలం' ద్వారా వెలికితీశారు. ఈ చిత్రం తరువాత చాలా కమర్షియల్ సినిమాలలో నటించారామె. ఇటీవల సన్ నెట్‌వర్క్ ఛానల్లో ప్రసారమైన 'శక్తి' అనే టెలీ ధారావాహికలో కూడా నటించారు. చత్రపతి చిత్రంలో ప్రభాస్‌కు తల్లిగా ఎంతో హుందా అయిన పాత్రలో రాణించారు. భానుప్రియ, భరతనాట్య కళాకారిణి సుమతీ కౌషల్ కుమారుడు, అమెరికాలో స్థిరపడిన ఫోటోగ్రాఫర్ ఆదర్శ్ కౌషల్‌ను వివాహం చేసుకొని చెన్నైలో నివసిసున్నారు. వీరికి ఒక కుమార్తె ఉన్నది.

**'సితార' అన్వేషణ, ఆలాపన, ప్రేమించు పెళ్ళాడు చిత్రాల్లో వంశీ ఆమె సోయగాలతో బాటు నటనా ప్రతిభను వెలికితీశారు. విశ్వనాధ్ దర్శకత్వం వహించిన 'స్వర్ణకమలం' చిత్రంలో శాస్త్రీయ నృత్యం కూడు గుడ్డ పెట్టదని, డబ్బులు యివ్వదని తలచే యువతిగా, వెంకటేష్‌ని ఇబ్బందుల పాలు చేయాలని ప్రయత్నించి ఇక్కట్లు పాలైన యువతిగా ప్రశంసలు పొందే నటన ప్రదర్శించింది.**




భర్త ఆదర్శ కౌశల్‌తో భానుప్రియ

**భానుప్రియ నటించిన కొన్ని తెలుగు చిత్రాలు :**
సితార, రౌడీ, రామాయణంలో భాగవతం, ప్రేమించు-పెళ్లాడు, మొగుడూపెళ్లాలు, ఇల్లాలికో పరీక్ష, అన్వేషణ, చిరంజీవి, జ్వాల, పల్నాటి పులి, విజేత, అపూర్వ సహోదరులు, ఆలాపన, దొంగమొగుడు, చక్రవర్తి, జేబుదొంగ, స్వర్ణకమలం, ఖైదీ నంబర్ 786, త్రినేత్రుడు, బ్లాక్ టైగర్, స్టేట్ రౌడీ, ఏడుకొండలస్వామి, పెదరాయుడు, మామా బాగున్నావా?, అన్నమయ్య, ఛత్రపతి, గౌతమ్ ఎస్.ఎస్.సి.

-నందూరి రవిశంకర్

# హృదయాంజలి





అంజలి అంజలి పుష్పాంజలి
పూవంటి పదములకు పుష్పాంజలి
ముద్దయిన పెదవులకు మోహాంజలి
కలహంస నడకలకు గీతాంజలి
కనరాని నగవులకు కవితాంజలి
నిన్నదాక నువ్వునేను ఇరువురం ఎవరనీ
కమ్మని బంధం ఇలా తెలిపెను ఒకటని
కడలిని పడు వానలా కలిసిన మదియిదీ
కరిగిన సిరిమోజులా కథ ఇది నాచెలి
ఎదురుగ తొలి స్వప్నం తొణికినది
ఎదలో మధుకావ్యం పలికినది
అంజలి అంజలి వలపు లతాంజలి
పూవంటి పదములకు పుష్పాంజలి
ముద్దయిన పెదవులకు మోహాంజలి
కలహంస నడకలకు గీతాంజలి
కనరాని నగవులకు కవితాంజలి...





అంజలి






సూర్య
దినపత్రికతో
ఈ ప్రత్యేక అనుబంధం
ఉచితం
www.suryaa.com
cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 22 జూన్ 2012
శకునిలో ప్రణీత